క్లుప్తంగా

క్రీడాకారుడికి సన్మానం



క్రీడాకారుడిని సన్మానిస్తున్న గ్రామస్తులు

పెద్దవూర : అండర్–20 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన మండలంలోని వెల్మగూడెం గ్రామానికి చెందిన హనుమాన్‌ను సర్పంచ్ రావుల శ్రీను ఆధ్వర్యంలో ఆదివారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీను మాట్లాడుతూ అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. భవిష్యత్‌లో జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సీహెచ్ సరేష్, సైదులు, అంజనేయులు, మహేష్, లోకేష్ పాల్గొన్నారు.

లెక్చరర్ల గొడవపై విచారణ జరిపించాలి



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కొండమల్లేపల్లి : దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ల గొడవపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్‌నాయక్ డీఐఈఓను కోరారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన గురువులు గ్రూపులుగా ఏర్పడి గొడవకు దిగడం సరికాదన్నారు. ఓపెన్ ఇంటర్ పరీక్షల్లో విద్యార్థులను పాస్ చేయిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసి పంచుకునే విషయంలో ఏర్పడిన వివాదంపై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి విచారణ జరపాలని కోరారు. ఈ సమావేశంలో బుడిగ వెంకటేశ్, చరణ్, లక్ష్మణ్, మధు, గోపి, ఆంజనేయులు, సతీష్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాంసం దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు



మాంసం దుకాణం వద్ద తూకాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో ఆదివారం మాంసం దుకాణాలతో పాటు ఇతర దుకాణాలను తూనికలు, కొలతల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా తూనికల విషయంలో మోసాలకు పాల్పడితే చర్యలు ఉంటాయన్నారు. అనంతరం తూనికలు, కొలతలకు సంబంధించి పలు సూచనలు చేశారు. తనిఖీల్లో జిల్లా అధికారి ఇన్‌స్పెక్టర్ వి.శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపొద్దు



సీజ్ చేసిన నంబర్ ప్లేట్ లేని వాహనాలు

మిర్యాలగూడ అర్బన్ : వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని టూ టౌన్ ఎస్ఐ క్రిష్ణయ్య అన్నారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఆదివారం నంబర్ ప్లేట్లు లేకుండా నడుపుతున్న ద్విచక్ర వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, వాహనాలు నడిపే సమయంలో అన్ని రకాల డాక్యుమెంట్లు వెంట ఉంచుకోవాలని సూచించారు.

మంత్రి వెంకట్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నల్లగొండ: పట్టణంలోని బీట్ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో ఆదివారం ఆర్యవైశ్యులతో కలిసి మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అబ్బగోని రమేష్ మాట్లాడుతూ.. బీట్ మార్కెటలక్ష వాసవీ దేవాలయానికి ఎదురుగా ఏర్పాటు చేసిన నాన్ వెజ్ మార్కెట్ స్థానంలో పూల మార్కెట్ ఏర్పాటు చేయాలని మంత్రి నిర్ణయం తీసుకోవడాన్ని హర్షిస్తూ పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యుల మనోభావాలను, ఆత్మగౌరవాన్ని కాపాడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి దైవాధీనం, మాజీ కౌన్సిలర్ మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, టీటీడీ అడ్వైజరీ బోర్డు మెంబర్ తేలుకుంట్ల శ్రీనివాస్, శ్రీనివాస్, భద్రాద్రి, బాలరాజు, వేణు, అర్థం శ్రీనివాస్, మురళి పాల్గొన్నారు.

పేదల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

• ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : దేశంలో, రాష్ట్రంలో పేదల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఏఆర్‌సీ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గానికి చెందిన 199మంది లబ్ధిదారులకు ఆయన చెక్కులు అందజేసి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి వారిని ఆదుకుంటుందన్నారు. అధికారంలోకి వచ్చిన కేవలం నెల రోజుల్లోనే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు రూ.10లక్షల ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించి విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకొచ్చినట్లయితే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, తహసీల్దార్ హరిబాబు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



వైద్యపరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

పేదలందరు ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడి అన్నారు. ఆదివారం దామరచర్ల మండలంలోని బాలాజీనగర్‌తండాలో నాగ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీవిజయ ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. మారుమూల గ్రామాల్లో, తండాల్లో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి పేదలకు వైద్యం అందిస్తుండడంపై నాగునాయక్‌ను అభినందించారు. పేదలకు విద్యా, వైద్యం అందజేసే దిశగా కృషి చేస్తున్న సామాజిక సేవా సంస్థలకు నా వంతుగా సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బెదిరింపులకు పాల్పడడం తగదు

గుర్రంపోడు : మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తను కాంగ్రెస్ నాయకుడు మేడి వెంకన్న బెదిరింపులకు పాల్పడం తగదని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. ఆదివారం పోచంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్త వంశీధర్‌రెడ్డిని పరామర్శించి మనోధైర్యం చెప్పిన సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరించడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల నుంచి నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలు కరెంటు బిల్లులు కట్టవద్దని, విద్యుత్ అధికారులు ఇబ్బంది పెడితే ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కరెంట్ బిల్లులు కడుతామని విషయాన్ని గుర్తు చేయాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు తేలుకుంట్ల కుర్మారెడ్డి, మాజీ సర్పంచ్ జాలమల్లేషం, మేకల వెంకట్‌రెడ్డి, సర్పంచ్ జక్కల భాస్కర్, పిల్లి అభినయ్ యాదవ్, బొంగరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

బాధిత కుటుంబానికి పరామర్శ

హాలియా : బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సింగిల్‌విండో చైర్మన్ బెడుదూరి వెంకట్‌రెడ్డి సతీమణి నాగలక్ష్మి అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆదివారం మదారిగూడెం గ్రామంలో బాధిత నివాసానికి వెళ్లి బెడుదూరి వెంకట్‌రెడ్డిని పరామర్శించారు. మృతి చెందిన నాగలక్ష్మి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ కుందారపు సైదులు, నాయకులు బొమ్ము సైదులు, ఆవుల వెంకటయ్య, ఆవుల సైదులు, జానీ, ఆవుల శ్రీను, యాదయ్య, సైదులు ఉన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి

చింతపల్లి : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తక్కెళ్లపల్లిలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనం, సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. గొల్లపల్లి, రాయినిగూడెం, దేన్య తండాలలో గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. వెంకటంపేటలో హెల్త్ సబ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని, జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ, వైస్ ఎంపీపీ యాదయ్యగౌడ్, సీడీపీఓ లావణ్యకుమారి, ఎంపీడీఓ రాజు, పీఆర్ ఏఈ జీవన్‌సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లు దొంతం సంజీవరెడ్డి, నర్సింహారెడ్డి, గోవర్ధన్, కొర్ర రాంసింగ్, పీఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



గొల్లపల్లిలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

వసంత మృతి బాధాకరం

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని మోద్గులమల్లేపల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ వసంత మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం ఆమె కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్‌కుమార్, శ్రీనివాస్, నజీర్, పర్వతాలు, అజహర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం

మిర్యాలగూడ టౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన ముగ్గురు ప్రభుత్వ సలహాదారుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు బీసీలకు బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్యాయం చేసిందనుకుంటే నేడు కాంగ్రెస్ పార్టీ కూడా బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఇప్పటికే సీఎం కార్యాలయంలో కూడా ఒక్క బీసీ కూడా అవకాశం కల్పించలేదని, అదే విధంగా హైకోర్టు అడ్వకేట్ జనరల్, అసిస్టెంట్ అడ్వకేట్ జనరల్‌లో కూడా బీసీ సామాజిక న్యాయం పాటించలేదన్నారు. బీసీల జనాభా ప్రాతిపదికన బీసీల వాటా బీసీలకు ఇవ్వకుంటే కాంగ్రెస్ పార్టీకి తగిన మూల్యం చెల్లించకతప్పదన్నారు. బీసీలను విస్మరించిన రాజకీయ పార్టీలు అడ్రస్‌లేకుండా పోయాయన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, అంజియాదవ్, రాంబాబు, వంశీ, వెంకన్న, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కమలాకర్‌రెడ్డి మృతి విద్యార్థి లోకానికి తీరని లోటు



కమలాకర్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పాదూరి కరుణ

మిర్యాలగూడ టౌన్ : ఏబీవీపీ పూర్వ నేత జొన్నలగడ్డ కమలాకర్‌రెడ్డి అకాల మృతి విద్యార్థి ఉద్యమానికి తీరని లోటని బీజేపీ రాష్ట్ర మహిళా నేత పాదూరి కరుణ అన్నారు. ఆదివారం పట్టణంలోని సాగర్ రోడ్డులోని ప్రకాశ్‌నగర్‌లో కమలాకర్‌రెడ్డి చిన్న కర్మ సందర్భంగా బీజేపీ పట్టణకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆమె పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక వైపు ఏబీవీపీ ఉద్యమానికి అండదండగా ఉంటూ బీజేపీ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. కమలాకర్‌రెడ్డి ఉద్యమ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. ఆయన మృతి నేటికీ విద్యార్థులు, యువకులు, జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. కమలాకర్‌రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం కమలాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు దొండపాటి వెంకట్‌రెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ భూణావత్ రతన్‌సింగ్‌నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, సినియర్ నేత బంటు సైదులు, పెద్దమాం భరత్, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జోన్నలగడ్డ కార్తీక్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకటేష్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



పెద్దవూర : బట్టుగూడెంలో విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎస్ఐ అజ్మీరా రమేష్

పెద్దవూర : యువత గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, అప్పుడే జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చునని ఎస్ఐ అజ్మీరా రమేష్ అన్నారు. మండలంలోని బట్టుగూడెం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు శనివారం రాత్రి బహుమతులు అందజేసి మాట్లాడారు. ఓడినంత మాత్రాన అధైర్య పడకుండా గెలుపు కోసం ప్రయత్నించాల న్నారు. ఓటమి అనేది గెలుపునకు నాంది కావాలని ఆకాంక్షించారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసాలతో పాటు స్నేహభావం పెంపొందుతుందన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ప్రథమ బహుమతి వెనిగండ్ల రూ.20 వేలు, ద్వితీయ బహుమతి బట్టుగూడెం జట్టుకు రూ.15వేలు, తృతీయ బహుమతి అక్కంపల్లి రూ.12వేలు, చతుర్థ బహుమతిని భీమనపల్లి రూ.10వేలు, ఐదో బహుమతి పెద్దవూర రూ.5వేల నగదు పాటు షీల్డులను అందించారు. ఈ కార్యక్రమంలో దాతలు ఎంపీటీసీ కత్తి మహాలక్ష్మీముత్యాల్‌రెడ్డి, కూన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, గాలి సైదిరెడ్డి, కూతాటి భానుశ్రీదేశ్, నాగిరెడ్డి, రామాంజి, నాగార్జున, పొట్టిపాక కాంతయ్య, ముస్కు నారాయణ, పిచ్చయ్య, నిర్వాహకులు మంద ప్రశాంత్, రవి, శంకర్, ప్రదీప్, నవీన్, చింటు, గణేష్, రాజు, శివ, మహేందర్ పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపిణీ



డిండి : అక్షింతలు పంపిణీ చేస్తున్న యువకులు

డిండి : అయోధ్య అక్షింతలను రామజన్మ భూమి తీర్థక్షేత్ర ట్రస్టు వారి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ మందిరం పారంభోత్సవానికి పురస్కరించుకొని స్థానిక చెన్నకేశవ ఆలయంలో సోమవారం నిర్వహించే పూజ కార్యక్రమాలను భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ట్రస్టు సభ్యులు పేర్కొన్నారు. అక్షింతులు పంపిణీ చేసిన వారిలో జహంగీర్, వెంకటేష్, విజయ్, రాము, కుమార్ పాల్గొన్నారు.



గుర్రంపోడు : తేనపల్లి తండాలో..

గుర్రంపోడు : మండలంలోని తేనపల్లితండాలో ఆయోధ్యలో విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా అక్షింతలను పంపిణీ చేశారు మూడు రోజులపాటు మాంసహారం మానివేయాలని, గాయత్రీ యజ్ఞం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు గ్రామ సర్పంచ్ వడిత్య రజితా నాగరాజు తెలిపారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

పెద్దవూర : బీజేపీ జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నాగం వర్షిత్‌రెడ్డిని ఆదివారం బీజేపీ ఎస్టీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పాల్తీ శంకర్‌నాయక్ నల్లగొండలోని పార్టీ కార్యాయలంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ మోహన్‌నాయక్, వెంకటేష్ పాల్గొన్నారు.



సన్మానిస్తున్న శంకర్‌నాయక్

టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



పాల్వాయి శ్రీనివాస్ మండల అధ్యక్షుడు

మిర్యాలగూడ అర్బన్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) మండల మహాసభ ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాల్వాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మలిగిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కొడిదల వెంకటేశ్వర్లు, కైరంకొండ ప్రశాంతి, కోశాధికారిగా చింతోజు శ్రీనివాసచారి, కన్వీనర్‌గా జంగం సైదులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం, మతపరమైన అంశాలు రాజకీయ వేదికగా ఎలా ముందుకు వస్తున్నాయి, దేశానికి రాజ్యాంగ స్ఫూర్తిని కల్పించాలనే విషయాలపై వివరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోపబోయిన నాగమణి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్‌గా బక్క శ్రీనివాసచారి, జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్, అడావత చిన్నవెంకన్న, పండిత్‌రెడ్డి, మంగ్లానాయక్, కోటానాయక్, హరిణి, విజయ్‌కుమార్, శ్రీనివాసరావు, సత్యపాల్ పాల్గొన్నారు.

దేవాలయ పునర్నిర్మాణానికి రూ.లక్ష విరాళం



కొప్పోలులో విరాళం అందిస్తున్న సుధాకర్

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు గ్రామంలో సీతారామచంద్రస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన కజ్జం సుధాకర్–జ్యోతి దంపతులు వారి కుమారుడు కజ్జం దినేష్, నిత్య దంపతులు లక్షా వెయ్యి నూటపదహారు రూపాయల విరాళాన్ని ఆదివారం దేవాలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జ్యోతి లింగారెడ్డి మాట్లాడుతూ పురాతన కాలం నుంచి ఎంతో ప్రాశస్త్యం ఉన్న దేవాలయ పుననిర్మాణానికి దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బల్గూరి నగేష్‌గౌడ్, ఐతగోని వెంకటేశం, తేలుకుంట్ల రవికుమార్ పాల్గొన్నారు.

ప్రపంచ గతిని మార్చిన విప్లవ సారథి లెనిన్



దేవరకొండ : లెనిన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

దేవరకొండ : ప్రపంచ గతిని మార్చిన విప్లవ సారథి లెనిన్ అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం కార్మిక, కర్షక మైత్రితో కార్మిక రాజ్యస్థాపన సాకారం చేసిన మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, అమరజీవి కామ్రేడ్ వీ.ఐ. లెనిన్ శత వర్ధంతిని సీపీఐ దేవరకొండ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తూం బుచ్చిరెడ్డి, ఎండీ మైనోద్దీన్, నూనె రామస్వామి, ఉప్పునుంతల వెంకటయ్య, ఆంజనేయులు, పల్లా రంగారెడ్డి, జూలూరి వెంకట్రాములు, గంగిడి రాంరెడ్డి, కిన్నెర యాదయ్య, నీల వెంకటయ్య, నగేష్, మల్లయ్య, శ్రీను, గెల్వయ్య, మహేష్, శ్రీను, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాతీరంలో ముస్తాబైన ఆలయాలు



నాగార్జునసాగర్ : సత్యనారాయణస్వామి ఆలయాన్ని ముస్తాబు చేస్తున్న భక్తులు



అడవిదేవులపల్లి : దాసాంజనేయస్వామి ఆలయంలో శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు

నాగార్జునసాగర్ : సోమవారం అయోచ్య రామాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంతో పాటు రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాల సందర్భంగా నందికొండలోని హిల్‌కాలనీ, పైలాన్ కాలనీలలోగల ఆలయాలను ముస్తాబు చేశారు. ఆలయాలలో తోరణాలు కట్టడంతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నద్ధమయ్యారు. హిల్‌కాలనీలోని సత్యనారాయణ స్వామి ఆలయంలో నిర్వహించే కార్యక్రమాలను భక్తులంతా లైవ్‌లో చూసే విధంగా పెద్ద ఎల్‌ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం సుమారుగా మూడు వేలమంది భక్తులకు అన్నదానం చేసేందుకు సిద్ధం చేశారు. పైలాన్‌లోని రామాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ఆలయ పూజారులు తెలిపారు.

ఆలయంలో స్వచ్ఛత కార్యక్రమం

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని దాసాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం బీజేపీ నాయకులు స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకులు కూరాకుల రవీందర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన మందిర్ క్షేత్ర విశేష స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమంలో భాగంగా పలు దేవాలయాల్లో స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్, కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ముస్తాబైన కొండమల్లేపల్లి చౌరస్తా

కొండమల్లేపల్లి : నేడు అయోధ్య రామమందిరంలో విగ్రహప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా కొండమల్లేపల్లి మండల కేంద్రం ప్రత్యేక శోభను సంతరించుకుంది. స్థానిక చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణ చేశారు. దీంతో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది.

మార్మోగిన శ్రీరామనామ కీర్తనలు



హాలియా : వీధుల్లో తిరుగుతూ శ్రీరామ నామ కీర్తనలు చేస్తున్న భక్తులు



కొండమల్లేపల్లి : నగర సంకీర్తన చేస్తున్న భక్తులు

హాలియా : అయోధ్యలో రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకొని రాజయోగ భగవద్గీత భక్త బృందం ఆధ్వర్యంలో ఆదివారం హాలియా పట్టణంలోని పలువీధులు శ్రీరామనామ సంకీర్తనలతో మార్మోగాయి. ఈ సందర్భంగా ప్రముఖ యోగా గురువు రాజు జీ ఆధ్వర్యంలో రామాయణ ప్రవచనం, జ్ఞాన మహాయజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించడం పలువురి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శ్రీ రాముడు 14ఏళ్ల పాటు అరణ్యవాసం జరిపిన నేపథ్యంలో శ్రీరామ నామంతో కూడిన కీర్తనలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాహాటం లక్ష్మి, కొత్తూరు పద్మావతి, కాకుమాను పద్మ, కర్ణ తిరుపతమ్మ, ఆనందం పద్మ, చందా లక్ష్మమ్మ, బాగ్యలక్ష్మి, నాగేశ్వరరావు, పూర్ణచంద్రరావు, ప్రశాంత్, కొత్తూరు చిన రామయ్య, రామారావు, తదితరులు ఉన్నారు.

కొండమల్లేపల్లి : నేడు అయోధ్యలో శ్రీరాముడి మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో రామాలయ కమిటీ హనుమాన్ శక్తి జాగరణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున భక్తులు శ్రీరామ నామస్మరణ చేస్తూ నగర సంకీర్తన చేశారు. దీంతో పురవీధులు జై శ్రీరామ్ నామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు రామాలయంలో ప్రత్యేక పూజలు

హాలియా : ఆయోధ్యలో శ్రీరామచంద్ర స్వామి ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని పురుస్కరించుకొని సోమవారం స్థానిక సీతారామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్టు కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. హాలియా పట్టణంలోని సీతారామాలయంలో సోమవారం ఉదయం ఆలయంలో సీతారాముల కల్యాణం, నిరంతర తారక మంత్రం, హనుమాన్ చాలీసా పఠనం, వేద పండితులతో పలువురు దంపతులను అయోధ్య నుంచి వచ్చిన పూజిత అక్షింతలతో ఆశీర్వచనం, తీర్థప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సాయంత్రం విజయోత్సవ శోభాయాత్ర ఉంటుందని తెలిపారు. అయోధ్యలో రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం దేశంలో ఒక యజ్ఞంలా జరుగుతుందన్నారు. ప్రజలందరూ భాగస్వామ్యం కావటం ప్రపంచానికి గొప్ప సందేశాన్ని పంపినట్లుగా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో అయోధ్య రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్టు జిల్లా కమిటీ సభ్యులు గుర్రం ప్రభాకర్‌రెడ్డి, మన్నెం వెంకటేశ్వర్లు, గుర్రం సత్యనారాయణ రెడ్డి, వెంకట్‌రెడ్డి, బొమ్మపాల కోటేష్, కంసాని వెంకట్‌రెడ్డి, నరేష్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అయోధ్య తీర్థక్షేత్ర ట్రస్టు కమిటీ సభ్యులు

క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు అందజేత

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని ఔట్‌డోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఫుట్‌బాల్ శిక్షణ శిబిరానికి హాజరవుతున్న 25 మంది క్రీడాకారులకు గంటెగంపు భిక్షమయ్య, సత్తెమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు రవీందర్, లెనిన్ రూ.25 వేల విలువైన స్పోర్ట్స్ కిట్లను ఆదివారం మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి మక్బూల్ అహ్మద్, ఛత్రపతి శివాజీ ఫుట్‌బాల్ క్లబ్ వ్యవస్థాపకుడు బొమ్మపాల గిరిబాబు, కోచ్ మద్ది కరుణాకర్, కౌన్సిలర్లు గోగుల శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, కేసాని వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.